
# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం



- ఓవర్ టెక్ చేయబోయి లారీనిఢీకొన్నకారు
- ఒకరు మృతి, నలుగురికి తీవ్రగాయాలు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు

వివరాలు2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

సోమవారం 23, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



## హరిదాస మండపంలో కళా వైభవం..
# వర్షానికీ లొంగని భరతనాట్యం

అల్వాల్ మార్చ్ 22 (ప్రజా జ్యోతి) అల్వాల్ : వసంత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హరిదాస మండపంలో కొనసాగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, కళాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం నిర్వహించిన కళా ప్రదర్శనల్లో భాగంగా కళాక్షేత్ర నాట్యశాల నిర్వాహకురాలు సుబ్బు లక్ష్మి తన శిష్య బృందంతో కలిసి అద్భుతమైన భరతనాట్య ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.సాంప్రదాయ సంగీతం నడుమ సాగిన ఈ నృత్య ప్రదర్శనలో శిష్యులు తమ అద్భుతమైన నృత్య కదలికలు, భావ వ్యక్తీకరణలతో ప్రేక్షకులను ఆకర్షించారు. ముఖ్యంగా దేవీ స్తోత్రాలకు అనుగుణంగా చేసిన నృత్య ప్రదర్శనలు భక్తి పరవశాన్ని కలిగించాయి. కార్యక్రమం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా కురిసిన వర్షం కొంత అంతరాయం కలిగించినప్పటికీ, కళాకారులు వెనుకడుగు వేయకుండా ప్రదర్శనను కొనసాగించడం విశేషంగా నిలిచింది.ప్రేక్షకులు కూడా వర్షాన్ని లెక్కచేయకుండా చివరి వరకు కూర్చొని ప్రదర్శనను ఆస్వాదించారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రతిభను స్థానికులు, భక్తులు ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షుడు కందగట్ల సుదర్శన్ రెడ్డి,

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




- అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య
- అత్తాపూర్ సర్కిల్ లో స్వచ్ఛ సండే కార్యక్రమం విజయవంతం
- పాల్గొన్న అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పరిశుద్ధ కార్మికులు, స్థానికులు

రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రజా జ్యోతి) పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్-20 పరిధిలో ఆదివారం స్వచ్ఛ సండే --సరస్సు శుభ్రత కార్యక్రమంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరస్సుల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే పనులు చేపట్టి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, శానిటేషన్ సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు ఉత్సాహంగా పాల్గొని, పరిశుభ్రతపై తమ బాధ్యతను చాటిచెప్పారు.సర్కిల్ పరిధిలోని సాయి బాబా నగర్‌లోని మార్సాబాయి కుంట సరస్సు నుండి కాటేదాన్ మెయిన్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవనానికి పరిశుభ్రమైన పరిసరాలు అవసరమని

# రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీత విభావరి

## - అత్యధిక జనంతో సరికొత్త రికార్డు

శేరిలింగంపల్లి,మార్చి 22 (ప్రజాజ్యోతి): రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ గీతాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.పాపులర్ గీతాలు ప్రతి ఒక్కరిని ఎంతో ఉత్సాహపరిచాయి.ఈ గీతాలతో పాటు కళ్లు చెదిరే స్టేజ్ డెకరేషన్,అత్యాధునిక లైటింగ్,విజువల్స్ తో ఈ ప్రాంతం ఒక మాయాలోకాన్ని తలపించింది.ఈ అద్భుత దృశ్యానికి గచ్చిబౌలి స్టేడియం వేదికైంది.ఈ ఈవెంట్కు హాజరైన ప్రతి ఒక్కరికి ఒక చిరస్మరణీయ జ్ఞాపకంగా మిగిల్చిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ తన రాక్స్టార్ అనిరుధ్ ఎక్స్ వి - 15 ఇయర్స్ విత్ యూ టూర్లో భాగంగా హైదరాబాద్లో నిర్వహించిన లైవ్ కాన్సెర్ట్ అభిమానులకు ఒక మధుర జ్ఞాపకాన్ని



Rockstar Anirudh Ravichander Delivers a R Concert in Gachibowli, Hyderabad.

# భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులదీ: బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 22(ప్రజాజ్యోతి) 132 - జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ గ్లోబల్ స్కూల్ వారి మొదటి బ్రాంచ్ ని బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా



# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం

- ఓవర్ టెక్ చేయబోయి లారీని ఢీకొన్న కారు
- ఒకరు మృతి, నలుగురికి తీవ్రగాయాలు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు



**రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రజా జ్యోతి)** లారీని ఓవర్టేక్ చేయబోయి లారీని కారు ఢీకొనడంతో కారులో ఉన్న ఒకరు మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు అయిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు పై చోటు చేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ గణేష్ నగర్ కాలనీకి చెందిన కపిలవాయి లక్ష్మీనారాయణ రావు అతని భార్య హరి కుమారి, శ్రీదేవి, సంయుక్త నలుగురు కలిసి వారికి తెలిసిన వారి యొక్క టాటా విస్టా (ట్రా 36గూ= 5511) కారులో డ్రైవర్ రాజేష్ తో కలిసి వరంగల్ నుండి తెల్లవారుజామున 4 గంటల సమయంలో హైదరాబాద్ గచ్చిబౌలి బయలుదేరారు. గచ్చిబౌలి వస్తుండగా మార్గమధ్యంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తుండగా డ్రైవర్ రాజేష్ నడుపుతున్న కారు ముందు వెళుతున్న (టా 08 ఖఖీ 8229) లారీని ఓవర్ టెక్ చేయబోయి వాటి లారీని వెనకాల నుంచి బలంగా ఢీకొట్టడంతో కారులో ముందు సీట్లో కూర్చున్న లక్ష్మీనారాయణ రావు (58) తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న హరి కుమారి, శ్రీదేవి, సంయుక్త, డ్రైవర్ రాజేష్ లకు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల అతివేగంగా నడుపుతూ లారీని ఓవర్ టెక్ చేయబోయి లారీని బలంగా ఢీ కొట్టడం వల్లే జరిగినట్లు పోలీసులు గుర్తించారు.



# ఆదర్శనగర్ లో విజయదుర్గ భవాని అమ్మవారి వార్షిక బోనాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్న రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, మార్చ్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షికభోనాల మహోత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో కార్పొరేటర్ పాల్గొన్నారు. అర్చకులు కార్పొరేటర్ ని వేదాశీర్వచనం చేసి.. అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, అశోక్, కర్ణ, శ్రీనివాస్, బాబు, సుధాకర్ రెడ్డి, రేణు, రమేష్, రవీందర్, ప్రవీణ్, ప్రణీష్, రఘు, తిరుమలేష్, గోపాల్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య
- అత్తాపూర్ సర్కిల్ లో స్వచ్ఛ సండే కార్యక్రమం విజయవంతం
- పాల్గొన్న అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పరిశుద్ధ కార్మికులు, స్థానికులు







**రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రజా జ్యోతి)** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్–20 పరిధిలో ఆదివారం స్వచ్ఛ సండే -- సరస్సు శుభ్రత కార్యక్రమంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరస్సుల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే పనులు చేపట్టి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, శానిటేషన్ సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు ఉత్సాహంగా పాల్గొని, పరిశుభ్రతపై తమ బాధ్యతను చాటిచెప్పారు. సర్కిల్ పరిధిలోని సాయి బాబా నగర్‌లోని మార్సాబాయి కుంట సరస్సు నుండి కాటేదాన్ మెయిన్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవనానికి పరిశుభ్రమైన పరిసరాలు అవసరమని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శానిటేషన్ ఆటో టిప్పర్ వాహనాలకు అప్పగించాలని సూచించారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన తెలిపారు. అట్టాపూర్ సర్కిల్ పరిధిలోని 9 చెరువుల్లో కూడ శుభ్రత పనులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు జీహెచ్ఎంసీ కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, ప్రజలందరూ స్వచ్ఛతను అలవాటు చేసుకుని నగరాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ తిరుపతి, ఏఈఈ ఆశిష్, శానిటేషన్ సిబ్బంది, ఎంటమాలజీ విభాగం సిబ్బంది, ఆర్‌పీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# జీడిమెట్లలో శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, డా. అవిజే జేమ్స్, బేకు శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసి శ్రీనివాస్, పండరి రావు, ప్రవీణ్ ముదిరాజ్ శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి, తదితరులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులదీ: బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 22(ప్రజా జ్యోతి)** 132 – జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ గ్లోబల్ స్కూల్ వారి మొదటి బ్రాంచ్ ని బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు కలిగిన విద్యాసంస్థలు సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, విద్యాసంస్థ డైరెక్టర్లు --- పేట నాగూర్ బాబు, శశికాంత్ శర్మ, పేట దివ్య భారతి, మరియు రేఖ శర్మ బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, గొరిగే బాలప్ప, తోకల నాగేశ్ రెడ్డి, ఎల్లా గౌడ్, కాలే గణేష్, అడప శేషు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.



# సాయిబాబా నగర్‌లో నూతన కమిటీ ఎన్నికలు

- అధ్యక్షుడిగా ఏలేటి వెంకట్ రెడ్డి విజయం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి సాయిబాబా నగర్ లో నూతనంగా జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో మరియు శ్రీ వీరాంజనేయ స్వామి టెంపుల్ కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఏలేటి వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గా గజానంద్ మరియు ఉపాధ్యక్షులుగా రాజి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ కాలని అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలనీ కాలనీ నూతన కమిటీ సభ్యుల ను కోరిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. ఈ కార్యక్రమం లో నాగదీప్ గౌడ్, దేవ రాజ్, భరత్, విజయందర్‌రెడ్డి, నాగేష్, సోమశేఖర్, నారాయణ, సూర్యకాంత్, ఇంద్రారెడ్డి, చందర్, సత్యనారాయణ, ఈశ్వర్, పరశురామ్, అరుణ్, ప్రభాకర్, మహేష్, బాలరాజు, కరణ్, గౌరీష్, శివ, శుభమ్, అక్షయ్, సూర్య, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కొత్త పవన్



**యాచారం, మార్చి 22 (ప్రజాజ్యోతి):** వర్షం నీరు, డ్రైనేజీల ద్వారా పారుతున్న నీటి నిల్వల పట్ల అధికారులు,గ్రామ పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని చెప్పిన అధికారుల చర్యలు కొరవడ్డాయని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొత్త పవన్ చెప్పారు. యాచారం గ్రామ పంచాయతీలోని నాలుగో వార్డ్ లో గత నెల రోజులుగా వీధుల్లో వర్షం నీరు, తరచూ డ్రైనేజీల వల్ల వచ్చే మురికి నీరు నిలవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని చెప్పారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని చెప్పిన అధికారులు, పాలకవర్గం అలసత్వం ప్రదర్శిస్తున్నారని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పిన అది ఎక్కడ కానరావడం లేదని వాపోయారు. వర్షం నీరు, డ్రైనేజీల మురికి నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మురికి నీరు నిలువతో అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని చెప్పారు. అధికారులు పాలకవర్గం స్పందించి వెంటనే సమస్యపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిర్మాణాలకు గ్రామకంఠం భూమిని ఉపయోగించాలి

### - సిపిఎం పార్టీ నాయకులు బర్ల మల్లేష్



**యాచారం, మార్చి 22 (ప్రజాజ్యోతి):** నానక్‌నగర్‌లో సర్వే నెంబర్ 30లో 3- 20 గుంటల భూమిని గతంలో ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్నామని సదరు భూమిలో డ్వాక్రా, కుల సంఘాల భవన నిర్మాణాలను నిర్మించడానికి వీలులేదని సిపిఎం పార్టీ నాయకులు బర్ల మల్లేష్ చెప్పారు. పేదలకు పాట్లు ఇవ్వాలని గతంలో ఇప్పుడున్న మీూా రంగారెడ్డికి వినతి ఇచ్చామని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న భూముల్లో ఎంతోమంది కాస్తులో ఉన్నారని చెప్పారు. ప్రజా ఉపయోగానికి అవసరమయ్యే పనుల నిర్మాణాలకు తాము వ్యతిరేకం కాదని చెప్పారు. భవన నిర్మాణాలకు గ్రామ కంఠంలో ఉన్న భూమిని ఉపయోగించుకోవాలని చెప్పారు. గ్రామ పంచాయతీ ఈ విషయమై ఆలోచించాలన్నారు. ఈ భూమిలో ఎట్టి నిర్మాణాలు చెయ్యొద్దని కేవలం నిరుపేదలు ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు. ఈ విషయమై గ్రామపంచాయతీ మరోసారి ఆలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంతుక పెద్దయ్య తదితరులు ఉన్నారు.

## శిల్పారామములు కూచిపూడి నృత్యప్రదర్శన



**శేరిలింగంపల్లి,మార్చ్ 22 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో అంజనా చౌదరి ఆధ్వర్యం లో సృజన ఉగాది సంబరాలు రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో వడలి లక్ష్మి చే వేణువు కచేరి,డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం,కళింగ నర్తన తిల్లాన, జతిస్వరం,దేవ దేవం భజే,అలరులు కురియగా,తరంగం,బాల కనకయ్య, చక్కని తల్లికి, త్రిమాత కౌతం,నీల మేఘ శరీర,పలుకే బంగారమాయె న,పుష్పాంజలి,కృష్ణ శబ్దం మొదలైన అంశాలను మేధా,లాస్య,యుక్త,పూజ, హేమాన్య, కృతిక,వర్షిణి,సౌజన్య, ప్రియాంక, వేర్నికా, హర్షిత,విజయ మాధవి, సుష్మ,స్వాతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు

### - ముందు వెళ్తున్న లారీని ఢీకొన్న కారు
### - ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

**రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రజా జ్యోతి)** ముందుగా వెళుతున్న లారీని కారు వెనకాల నుంచి బలంగా ఢీకొనడంతో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్ పై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్మాన్ ఘాట్ కు చెందిన దిరజ్ వెంకట సాయి రామ్ (35) తన స్నేహితుడితో కలిసి శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు కారులో వెళుతుండగా ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి కారు అతివేగంగా ఢీకొట్టింది. కారు ముందు భాగం లారీ కిందకు దూసుకుపోవడంతో, కారులో ప్రయాణిస్తున్న ధీరజ్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.



మృతదేహాన్ని పోస్టార్టం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 11 డిక్లరేషన్లు అన్ని మోసమే..

### -ఈ బడ్జెట్ మొత్తం మోసపూరితమైన బడ్జెట్, తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్
### - కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 22(ప్రజా జ్యోతి)** భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపూరితంగా మోసం చేసే బడ్జెట్ ను ఎన్నడూ చూడలేదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ మండిపడ్డారు. శంభీపూర్ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూలికాంగ్రెస్ ప్రభుత్వం అంటే కష్టాలు కన్నీళ్లు కూల్చివేతలు పేల్చివేతల పాలనగా మారిందన్నారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ అని తెలిపారు. బడ్జెట్లో పేదలకు రైతులకు మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. రైతు భరోసా పెంపు పై స్పష్టత ఇవ్వలేదు. రూ. 15 వేల హామీ అవుతుందో లేదో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పలేకపోతున్నారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదు, తులం బంగారం పేరుతో పేద మహిళలను మోసం చేస్తున్నారు. రెండు లక్షలు ఉద్యోగాలు రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటివరకు నిలబెట్టుకోలేదన్నారు. ఎన్నికల హామీలో వృద్ధులకు రూ. 4000 వికలాంగులకు రూ. 6000 ఇస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పారు. ఈ బడ్జెట్ పూర్తిగా మోసపూరితమైనదని, అంకెల ప్రజలను మభ్యపెట్టే బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్ అని, ఇది డొల్ల బడ్జెట్ గోల్మాల్ బడ్జెట్ అని స్పష్టం చేశారు. దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు మాట్లాడుతూ... బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని వర్గాల ప్రజలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగులకు నిరుద్యోగులకు కార్మికులు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల అందరికీ ఈ బడ్జెట్ తీరని ద్రోహం చేసిందని తెలిపారు. బడ్జెట్ ప్రసంగం మొత్తం అబద్ధాలు మోసాలతో నిండి ఉందన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశం అగ్రస్థానంలో నిలబెట్టామన్నారు కానీ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తిరోగమనలోకి నెట్టేసారని తెలియజేశారు. ఈ బడ్జెట్ ఉద్యోగులను పెన్షన్ ఇళ్లను పూర్తిగా నిరాశపరిచిందన్నారు. పిఆర్సి పై ఎలాంటి ప్రస్తావనలేదని ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. డొల్ల బడ్జెట్ గోల్మాల్ బడ్జెట్ ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మరియు మహిళలు పేదలు నిరుద్యోగులను నిరాశ చేసే బడ్జెట్ అని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే స్కీములో కేటాయింపులు లేవని అవినీతి ప్రాజెక్టులు మాత్రం భారి నిధులు కేటాయించారు అన్నారు. 2500 చేయూతలేదు పెన్షన్ పెంపు లేదు, నా బంగారం లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, రుణమాఫీ పై స్పష్టత లేదు, రైతులను మోసం చేశారని తెలియజేశారు. మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ ను మూడు భాగాలుగా చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు. తాగునీటి సమస్యపై ప్రస్తావనలేదని, కొత్త కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు కేటాయించలేదని, బడుగు బలహీన వర్గాల పై ప్రభావం దళితులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదని, బడుగు బలహీన వర్గాల హక్కులను కాల రాసిన బడ్జెట్ అని తెలిపారు. మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని భాగాల ప్రజలను మోసం చేసిందని పేదలకు రైతులకు మహిళలకు ఎలాంటి అన్యాయం జరగలేదని, గొల్ల కురుములకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో స్కీములు ప్రవేశపెట్టిందనీ, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎలాంటి ప్రత్యేక బడ్జెట్ కానీ న్యాయం కానీ చేయలేదన్నారు. నాడు నేడు అప్పుల పై అవే తప్పుడు కూతలు, హామీలు ఎగ్గొట్టేందుకు అప్పులపై తప్పుడు ప్రచారం, నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేయడమే అసలు ఎత్తు, కాంగ్రెస్ ను తెలియకుండా ఉండేందుకు బిఆర్ఎస్ పై నిందలు, నాడు పదేళ్లలో 2. 80 లక్షల కోట్ల అప్పు ఉండగా నేడు రెండున్నర ఇళ్లలో 3. 75 లక్షల కోట్ల అప్పు, అంటే బిఆర్ఎస్ పదేళ్లలో చెప్పిన అప్పుల కన్నా రేవంత్ రెండున్నరేళ్లలో చేసిన అప్పు ఏకంగా లక్ష కోట్లు ఎక్కువ అని తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దగాకోరు ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని, ఒకటి కాదు రెండు కాదు మూడు బడ్జెట్ లు దళితులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు ఆన్యాయం చేశారన్నారు., దాంతోపాటు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీ డిక్లరేషన్లు అన్ని మోసమే అని అతనే ఒక పెద్ద మోసకారని స్పష్టం చేశారు. నోట్ల కట్టలతో అధికారం తెచ్చుకున్న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో కూడా ఏం మాట్లాడాలో అతనికి తెలవదు మరియు అతను ఒక అపరిచితుడు అని చెప్పాడు. ఇంతటి దరిద్రుడు మన ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టం, ఈరోజు మనం చూసుకుంటే ఒక్క వర్గానికి ప్రభుత్వం మొత్తం మోసం చేస్తుంది. తాండాలను గ్రామపంచాయతీ లుగా చేసిన ఘనత మా కేసీఆర్ , మళ్లీ వచ్చేది కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, తెలంగాణ దేవుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని చెప్పారు. ఈ బడ్జెట్ పూర్తిగా అంకెలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మరియు మహిళలు పేదలు నిరుద్యోగులను వంచిన బడ్జెట్ అని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే స్కీములకు కేటాయింపులు లేవు, అవినీతి ప్రాజెక్టులకు మాత్రం భారీ నిధులు కేటాయించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, చదువుకునే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ చేయలేదు, పేద ప్రజలకు ఇల్లులు ఇవ్వలేదు, రైతులకు రైతు భరోసా లేదు, మహిళలకు మహిళ పథకాలపై స్పష్టం లేదు, గత ఏడాది జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ప్రజలకు మోసం చేశారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలపై కూడా స్పందన లేదు, ఆరోగ్య పథకాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు, ఈ బడ్జెట్ ఉద్యోగులను పెన్షనర్లను పూర్తిగా నిరాశపరచిందన్నారు. ఉద్యోగులకు నిరుద్యోగులకు కార్మికులకు ఈ బడ్జెట్ తీరని ద్రోహం చేసిందన్నారు. బడ్జెట్ ప్రసంగం మొత్తం అబద్ధాలు మోసాలతో నిండి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, ఎల్లుగారి సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కుంటి నాగరాజు, శంకర్ నాయక్, గోపాల్ రెడ్డి, భరత్ కుమార్, సుధాకర్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ ఎంపీటీసీ మహేష్, నాయకులు శామీర్పేట్ రంగయ్య, ఈ శ్రీనివాస్, మాదాస్ నర్సింగ్ రావు, కుంట్ల నందు, మాదాస్ నవీన్, రంజిత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, యువ నాయకులు విష్ణు, శ్రీకాంత్ యాదవ్, ప్రవీణ్ నాయక్, భాను, సద్దాం, మరియు తదితరులు పాల్గొన్నారు..

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం (షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు అదేవిధంగా రంజాన్ పండగ పురస్కరించుకొని నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ నివాసానికి పెద్ద సంఖ్యలో విచ్చేసి వారికి ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీత విభావరి

## - అత్యధిక జనంతో సరికొత్త రికార్డు



**శేరిలింగంపల్లి,మార్చి 22 (ప్రజాజ్యోతి):** రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ గీతాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.పాపులర్ గీతాలు ప్రతి ఒక్కరిని ఎంతో ఉత్సాహపరిచాయి.ఈ గీతాలతో పాటు కళ్లు చెదిరే స్టేజ్ డెకరేషన్,అత్యాధునిక లైటింగ్,విజువల్స్ తో ఈ ప్రాంతం ఒక మాయాలోకాన్ని తలపించింది.ఈ అద్భుత దృశ్యానికి గచ్చిబౌలి స్టేడియం వేదికైంది.ఈ ఈవెంట్కు హాజరైన ప్రతి ఒక్కరికి ఒక చిరస్మరణీయ జ్ఞాపకంగా మిగిల్చిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ తన రాక్స్టార్ అనిరుధ్ ఎక్స్ వి - 15 ఇయర్స్ విత్ యూ టూర్లో భాగంగా హైదరాబాద్లో నిర్వహించిన లైవ్ కాన్సెర్ట్ అభిమానులకు ఒక మధుర జ్ఞాపకాన్ని మిగిల్చింది. హైదరాబాద్లో అనిరుధ్కు ఇది మొట్టమొదటి కాన్సెర్ట్.సుమారు ముప్పై వేల మందికి పైగా అభిమానులు హాజరు కావడంతో ఇది ఒక రికార్డు స్థాయి ఈవెంట్గా నిలిచింది.బ్రాండ్ అవతార్ ఈ ఈవెంట్ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది.వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పార్కింగ్ సదుపాయం కల్పించారు.ఈ ప్రాంగణంలో ఆహారం,పానీయాలు అందుబాటులో ఉంచారు.పరిశుభ్రమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.అంబులెన్స్లు సిద్ధంగా ఉంచారు.బ్రాండ్ అవతార్ నిర్వహించిన ఈ ఈవెంట్కు రికార్డు స్థాయిలో జనం రావడంతో ప్రపంచ స్థాయి కచేరీ అనుభూతిని అందించింది. హైదరాబాద్లో అనిరుధ్ చేసిన మొట్టమొదటి ప్రదర్శన కావడంతో,ఇది నగర లైవ్ మ్యూజిక్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది.



# ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి లింగంలేని లోటు తీరనిది

## - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్
## - లింగం మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు



**యాచారం, మార్చి 22 (ప్రజాజ్యోతి):** మాల్లో యువ ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద లింగం కిడ్నీల సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేశ్ ఆధ్వర్యంలో ఆ నాయకులు లింగం నివాసం వద్ద లింగం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ నాయకులు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి లింగం బలోపేతమైన క్రియాశీలకంగా విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రజల్ని చైతన్యవంతం చేయడంలో ఆయన ఎప్పుడు ముందుండేవారని గుర్తు చేశారు. గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగిరేలా, ఉద్యమ ఆవశ్యకతను, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఆయన మృతి చాలా బాధాకరమని లింగం లేని లోటు కుటుంబానికి, ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి తీరని లోటన్నారు. మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, సీనియర్ నాయకులు చింతుల్ల సాయిలు, మస్కు శరణం, జోగు అంజయ్య, మహేందర్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## -లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు
## - అనంతారం లో విగ్రహ ఏర్పాటుకు 10వేలు ఆర్థికసాయం

**శామీర్ పేట్, మార్చి 22,(ప్రజాజ్యోతి)** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు సమాజంలో ప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు అన్నారు.మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అనంతారంలో వచ్చే నెల 5వ తేదీన ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆదివారం 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన డా.బీఆర్ అంబేద్కర్ను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సంస్కరణలు తీసుకొని వచ్చిన



అంబేద్కర్ చిరస్మరణీయుడని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నవీన్,మాజీ వార్డు మెంబర్ సురేష్, సంతోష్, కుమార్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో..మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## - 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి
## - పల్లవి బోటిక్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ కళ్యాణి యాదగిరి

**చేవెళ్ల మార్చి 22(ప్రజా జ్యోతి):** స్వయం ఉపాధితో..మహిళలు ఆర్థికంగా ఎదగాలని 18 వ వార్డ్ కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి 18వ వార్డుకు చెందిన మేస్త్రి లక్ష్మయ్య కూతురు పల్లవి చేవెళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన బోటిక్‌ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణియాదగిరి మాట్లాడుతూ... మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం ద్వారా ఆర్థికంగా బలపడతారని ఆమె పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలు పెద్ద విజయాలకు నాంది పలుకుతాయని తెలిపారు. స్థానికంగా ఇలాంటి వ్యాపారాలు ఏర్పడటం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పల్లవి పట్టుదలతో ఈ బోటిక్‌ను ప్రారంభించడం ఇతర యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, యువత పాల్గొని పల్లవికి శుభాకాంక్షలు తెలిపారు.



# భగత్ సింగ్ వర్ధంతి లో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్







**శేర్యలింగంపల్లి,మార్చ్ 22 (ప్రజాజ్యోతి):** భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా,స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్, పీజీఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పలు మంది ప్రజలు రక్తదానం చేసి, సమాజానికి గొప్ప సేవ చేశారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్య నాయకులు జగదీశ్వర్ గౌడ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మాదాపూర్ కార్పొరేటర్, ఎం.రఘునందన్ రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్.హరికృష్ణ, ఓబిసి స్టేట్ సెక్రటరీ.రాజన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కె.శంకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఎం.ప్రీతమ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మౌళి ఎన్ఎస్ యుఐ శేరిలింగంపల్లి ప్రతినిధి డివిజన్ సెక్రటరీ ఎండి.అజామ్,ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్,కాంగ్రెస్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇల్లు... ప్రభుత్వ లక్ష్యం!

## - 18 వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి
## - ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**చేవెళ్ల మార్చి 22 (ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని 18 వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి తెలిపారు. 18 వ వార్డులో నాగని స్వప్న--రాములు దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి పూజలో పాల్గొన్న కౌన్సిలర్ కళ్యాణి యాదగిరి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు అందించే దిశగా కృషి చేస్తోందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్, నూతన పవర్ బోర్ వెల్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

## నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా



**బోయిన్ పల్లి, మార్చి 22.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 7 గన్ రాక్ టీచర్స్ కాలనీలో ఓపెన్ జిమ్ మరియు నూతన పవర్ బోర్ వెల్‌ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం ప్రారంభించారు. ఇటీవల కాలనీ పర్యటనలో కాలనీ వాసులు పార్క్ అభివృద్ధి, ఓపెన్ జిమ్ ఏర్పాటు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం పవర్ బోర్ వెల్ అవసరాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అంచనాలు సిద్ధం చేయించి, కంటోన్మెంట్ బోర్డు అనుమతులతో రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా పనులను పూర్తి చేయించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి పాదయాత్రను విజయవంతం చేయాలి

## తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షుడు అంజయ్య

## ఇబ్రహీంపట్నం నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర



**యాచారం, మార్చి 22 (ప్రజాజ్యోతి):** నేడు ఇబ్రహీంపట్నం నుంచి చలో కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షుడు అంజయ్య కోరారు. భూ సమస్యల పరిష్కారం కోసం, పాదయాత్ర విజయవంతనికై ఆదివారం వ్యకాసం ఆధ్వర్యంలో సింగారంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగారం, కురుమిద్ద, నందివనపర్తి, తాడిపర్తి 4 గ్రామాల పరిధిలో 1400 ఎకరాల భూమిని ఏళ్ల తరబడిగా రక్షిత కౌలు రైతులు సాగు చేసుకుంటూ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని చెప్పారు. సాగు చేస్తున్న భూములకు 37/ఏ టెనెంట్ సర్టిఫికెట్ ఆధారంగా పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. భూముల్ని సేద్యం చేసుకుంటూ రైతులు జీవనం కొనసాగిస్తున్నారని పట్టాలు చేయాలని చట్ట ప్రకారంగా రైతులు పోరాటాలు ఎన్నో చేశారని చెప్పారు. అంతిమంగా రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేటి పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు కుర్మిద్ద రెవెన్యూ పరిధిలోని మర్లకుంటతండా, మంగలిగడ్డ తండా, పోతుబండ తండాలకు చెందిన గిరిజనుల 30 ఎకరాల భూమిని 'ఫ్యూచర్ సిటీ' రోడ్డు పేరుతో బలవంతంగా సేకరించడాన్ని వ్యకాసం ఖండిస్తోందని చెప్పారు. భూ సమస్యల పరిష్కార నేపథ్యంలో రైతులంతా నేడు జరగనున్న పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం



**బోయిన్ పల్లి,మార్చి22.(ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ముస్లిం సోదరులు ఘనంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సద్దాం గౌరీ, షకీల్ యూత్ టీం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు కలిసి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం పరస్పరం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి ప్రాంతానికి చెందిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు 'ఉగాది పురస్కారాలు - 2026'

- 40 విభాగాలకు దరఖాస్తుల ఆహ్వానం
- రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులకు అవకాశం
- మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు
- వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు





**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హైదరాబాద్/అమరావతి ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ.. అక్షరాయుధాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కేవలం నిరసనలు, పోరాటాలకే పరిమితం కాకుండా, వృత్తిపరంగా జర్నలిస్టులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2023లో ఈ పురస్కారాల ప్రక్రియను ప్రారంభించామన్నారు. గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ నగరాల్లో అత్యద్భుతంగా కార్యక్రమాలను నిర్వహించామని, ఈ ఏడాది (2026) కూడా ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామని వివరించారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు గారు, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ గారు, సుప్రీంకోర్టు పూర్వపు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ గారు వంటి మహనీయుల చేతుల మీదుగా ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేశామని, ఈ ఏడాది కూడా అంతే స్థాయిలో గొప్పగా నిర్వహించేందుకు ప్రయతిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 40 విభాగాలకు గాను 50 మంది జర్నలిస్టులకు ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. అందులో మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రాజకీయంగా, పాలనాపరంగా విడిపోయినా జర్నలిస్టులు మాత్రం విడిపోలేదు అని, అందుకే మేమంతా తెలుగు జర్నలిస్టులం అని గర్వంగా చెబుతున్నామన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల ఐక్యతకు సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతియేటా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గుర్తించి, సమాజానికి మెరుగైన జర్నలిజాన్ని అందించడమే తమ సంఘం లక్ష్యమన్నారు. వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్టులకు ఈ పురస్కారాలు మరింత ఉత్తేజాన్నిస్తాయని రంగనాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, హనుమంతాచారి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జల శ్రీనివాస్, మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ తదితరులు ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి కన్వీనర్ లుగా వ్యవహరిస్తున్నారుమీడియా కోఆర్డినేటర్,తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం. 7036602022, 9866001612

# మధుర నగర్‌లో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మార్చ్ 22,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో జిహెచ్ఎంసి 57వ నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని ఆల్మాస్గూడ మధుర నగర్ కాలనీ ఫేజ్--3లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నట్టుగా పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. మంత్రులు వేసిన శిలాఫలకాలు శిలాఫలకాలుగానే మిగిలిపోయాయని, కానీ పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమన్నారు. కాలనీలలో మిగతా అన్ని డివిజన్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని, కనీసం ఈ ప్రభుత్వం మున్సిపల్ శాఖ మున్సిపల్ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కూడా పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని ఫాగింగ్ కూడా సరిగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇకనైనా ప్రజా సమస్యలు పట్టించుకోని సమక్షాన నిలబడాలని ఈ ప్రభుత్వానికి హితువు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ సమ్ రెడ్డి సప్న వెంకటరెడ్డి , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి విలీనం సరే మరి సదుపాయాలు ఎక్కడ?

- స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడి

**మహేశ్వరం, మార్చ్ 22,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి నాదర్‌గుల్ 57 వ డివిజన్ పరిధిలోని ఆల్మాస్గూడ శ్రీశ్రీ హోమ్స్‌లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో విలీనం చేసినప్పటికీ, కాలనీలకు అందాల్సిన ప్రాథమిక సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి గారి హయాంలో మంజూరైన నిధులు, అభివృద్ధి పనులను ప్రస్తుతం అడ్డుకుంటున్నారని విమర్శించారు. టెండర్లు పిలిచినా వాటిని రద్దు చేయడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. కాలనీలో సానిటేషన్ సిబ్బంది సరైన విధంగా పని చేయకపోవడంతో చెత్త పేరుకుపోయి, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీసం ప్రాథమిక సమస్యలు కూడా పరిష్కరించలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రంజిత్ కుమార్ గౌడ్ , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి గారు, కాలనీవాసులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మహేశ్వరంలో ప్రతి ఇంటికి మంచినీళ్లు అందిస్తాం

- వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం
- గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన
- మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్





**మహేశ్వరం,మార్చ్ 22,(ప్రజా జ్యోతి)** మహేశ్వరంలో ప్రజలకు నీటి ఇబ్బంది రాకుండా ప్రతి ఇంటికి మంచినీళ్లు అందిస్తాం అని మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మంచినీటి సమస్య పునరావృతం కాకుండా చేసి ప్రతి ఇంటికి మంచినీళ్లు అందించాలనే దృఢసంకల్పంతో 12వ వార్డు పరిధిలోని బీరప్ప గుడి ప్రక్కన ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ వద్ద నూతన బోరును వేయించి ప్రారంభించారు. సర్పంచ్. మునగపాటి నవీన్ అక్కడే నూతనంగా నిర్మించ తలపెట్టిన డ్వాక్రా బిల్డింగ్ కు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ, కాకి పరమేష్, ఆకుల వీరబాబు, రుకేశ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాడమోని ప్రభాకర్, సున్నం కృష్ణ, అవులకాడి శ్రీశైలం, గాజుల శ్రీశైలం, మోతే కృష్ణ, మాద్గుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి రూ 50 వేల విరాళం

## గుణగనుడు జక్కిడి రఘు వీరుడు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మన లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతం శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్మితమవుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయలి నిర్మాణానికి ఇచ్చిన మాట ప్రకారం మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ 50, వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఆధ్యాత్మిక సేవను పరమోన్నత ధర్మంగా భావిస్తూ, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉంది. భగవంతుడి దయ కటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి , నాగార్జున రెడ్డి మహేష్ రెడ్డి , రాజు కేశవ్ , ఉమా మహేశ్వర్ రావు , కాలనీ సంక్షేమ సంఘం వారు, ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన

## ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహణ

## మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్





**అల్వాల్ మార్చ్22 (ప్రజా జ్యోతి)** మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపినట్లు స్పష్టమైంది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, యువ నాయకులు, ముఖ్య కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ ప్రాంగణం పార్టీ జెండాలతో, నినాదాలతో కళకళలాడింది. నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కార్యకర్తల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా చేర్చాలని సూచించారు. సమావేశంలో స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. కార్యకర్తలు తమ ప్రాంతాల సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్ నింపిందని నాయకులు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.

# ఈటల సమక్షంలో పార్టీలో చేరికలు



**అల్వాల్ మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో వివిధ అసెంబ్లీ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు నేడు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాన్ని చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, సూర్య సమన్వయంతో నిర్వహించారు. ఉప్పల్ అసెంబ్లీ పరిధిలోని కాప్రా డివిజన్‌కు చెందిన బి. విజయ్ కుమార్ (2018లో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి), అఖిల్ మేసాల, వివేక్ ద్యావర్‌శెట్టి పార్టీలో చేరారు. అల్వాల్ బీహెచ్‌ఈఎల్ కాలనీ 134వ డివిజన్‌కు చెందిన మురళీ మోహన్ యాదవ్, శ్రీనివాస్, రమణ, నరేందర్, చారి, వెంకట నారాయణ, ప్రదీప్ కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ కొత్తగా చేరిన వారిని ఆహ్వానించి, వారి చేరికతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని తెలిపారు.

# హరిదాస మండపంలో కళా వైభవం.. వర్షానికీ లొంగని భరతనాట్యం

**అల్వాల్ మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** అల్వాల్: వసంత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హరిదాస మండపంలో కొనసాగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, కళాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం నిర్వహించిన కళా ప్రదర్శనల్లో భాగంగా కళాక్షేత్ర నాట్యశాల నిర్వాహకురాలు సుబ్బు లక్ష్మి తన శిష్య బృందంతో కలిసి అద్భుతమైన భరతనాట్య ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. సాంప్రదాయ సంగీతం నడుమ సాగిన ఈ నృత్య ప్రదర్శనలో శిష్యులు తమ అద్భుతమైన నృత్య కదలికలు, భావ వ్యక్తీకరణలతో ప్రేక్షకులను ఆకర్షించారు. ముఖ్యంగా దేవీ స్తోత్రాలకు అనుగుణంగా చేసిన నృత్య ప్రదర్శనలు భక్తి పరవశాన్ని కలిగించాయి. కార్యక్రమం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా కురిసిన వర్షం కొంత అంతరాయం కలిగించినప్పటికీ, కళాకారులు వెనుకడుగు వేయకుండా ప్రదర్శనను కొనసాగించడం విశేషంగా నిలిచింది. ప్రేక్షకులు కూడా వర్షాన్ని లెక్కచేయకుండా చివరి వరకు కూర్చొని ప్రదర్శనను ఆస్వాదించారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రతిభను స్థానికులు, భక్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షుడు కందగట్ల సుదర్శన్ రెడ్డి, పరంకుశం మాధవ్, రామచంద్ర రావు తదితరులు హాజరై కళాకారులను అభినందించారు. ఉత్సవాల సందర్భంగా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని, భక్తి భావాన్ని పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.



# గరికపాటి వ్యాఖ్యలపై ఆగ్రహం... వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్..

## -పిఆర్‌టియు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి



**కాప్రా, మార్చి 22 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు మరియు అందులో చదువుకుంటున్న బలహీన వర్గాల విద్యార్థులపై అవమానకరంగా మాట్లాడిన గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిఆర్‌టియు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు అనేవి సామాన్య ప్రజల పిల్లలకు విద్య, పౌష్టికాహారం, ఉచిత పుస్తకాలు, యూనిఫార్ములు, గుడ్డు వంటి పోషకాహారాన్ని అందిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు. ఇటువంటి వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యంగా ఉండటమే కాకుండా, సమాజంలో తప్పుదారి చూపించే చర్యగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఒకవైపు పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుండగా, మరోవైపు ఇలాంటి వ్యాఖ్యలు తల్లిదండ్రుల మనసుల్లో ప్రభుత్వ పాఠశాలలపై అనుమానాలు కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా బలహీన వర్గాల పిల్లలు చదువును మధ్యలోనే విరమించే అవకాశముండటమే కాకుండా, పౌష్టికాహార లోపంతో వారి శారీరక--మానసిక అభివృద్ధి దెబ్బతింటుందని హెచ్చరించారు. సమాజానికి హాని కలిగించే ఇటువంటి వ్యాఖ్యలు అసలు సహించబోమని స్పష్టం చేస్తూ, వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని గరికపాటి నరసింహారావును కృపాల్ సింగ్ సోడి డిమాండ్ చేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి,మార్చి 22.(ప్రజా జ్యోతి):** మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బద్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయమని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని వారికి ఇలాంటి శిబిరాలు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన మందులు కూడా ఉచితంగా అందిస్తున్నారని, పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్, నందికంటి రవి, బాబూరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్సవాల సందర్భంగా ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన రైతులు



**చేవెళ్ల మార్చి 22(ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ పర్యవేక్షణలో చేవెళ్ల రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో జరిగిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రిఫైనరీ శంకుస్థాపన, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయగా.. చేవెళ్లలో రైతులు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు నరసింహులు దామరగిద్ద, రవి సింగపగుడ, న్యాలట సర్పంచ్ బుచ్చయ్య, రావులపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, ఎన్కెపల్లి సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, బాల కోటేశ్వరరావు, ప్రతిభ తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## విద్యతోనే వికాసం... చదువే భవిష్యత్తుకు బలం

### - ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ఎండి సమీరుద్దీన్



**చేవెళ్ల, మార్చి 22(ప్రజా జ్యోతి):** విద్య వల్లే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి పెట్టాలని ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యుడు ఎండి సమీరుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాల్సిన అవసరం ఉందని, విద్య ప్రాధాన్యతను గుర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖలో జరుగుతున్న మార్పులు విద్యార్థులకు మేలు చేస్తున్నాయని అన్నారు. బడ్జెట్‌లో విద్యా శాఖకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ఉన్న కట్టుబాటుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, సకల సౌకర్యాలతో ఉచితంగా అందిస్తున్న విద్యను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు

# జీవన్ గూడ రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేసిన 9వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్

### - గ్రామస్తుల సమస్యలకు తక్షణ స్పందన ప్రజల్లో ఆనందం

### - కుమ్మరి వెంకటేష్ అభినందనలు





**మొయినాబాద్ : మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలోని యెన్కెపల్లి అనుబంధ గ్రామమైన జీవన్ గూడలో చాలా కాలంగా రోడ్ల దుస్థితి కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారులు పూర్తిగా చెదిరిపోవడంతో రాకపోకలు కష్టసాధ్యంగా మారాయి. ఈ సమస్యను పలు మార్లు స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం ఆలస్యమైంది. ఇలాంటి పరిస్థితుల్లో యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ స్పందించి వెంటనే రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టించడం జరిగింది. దెబ్బతిన్న రహదారులను సరిచేసి, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవడం గ్రామస్తుల్లో సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా జీవన్ గూడకు చెందిన కుమ్మరి వెంకటేష్ మాట్లాడుతూ....గ్రామ ప్రజల సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ప్రజాప్రతినిధులు ఉండటం గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. అలాగే మిగిలిన రోడ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి రహదారి అభివృద్ధి పనులు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.



# అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

### - కేఎల్ఆర్ కృషితో మొహబ్బత్ నగర్ గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

### - గ్రామ సర్పంచ్ వర్త్య రాజు నాయక్



**మహేశ్వరం, మార్చ్ 22,(ప్రజా జ్యోతి)** అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం అని గ్రామ సర్పంచ్ వర్త్య రాజు నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఆధ్వర్యంలో గ్రామంలో పది లక్షల రూపాయలతో హైమాక్స్ లైట్స్ వేయించడం జరిగింది, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు కె ఎల్ ఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామానికి 10 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు సర్పంచ్, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్ ఉప సర్పంచ్ నల్లవోలు ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు శివ యాదవ్ , శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి మైథిలి వార్డ్ మెంబర్లు గోడుకొండ్ల అంజయ్య, యట ప్రవళిక, సున్నగంటి రాణి, కేతావత్ మంజుల, ఆంగోత్ శ్రీను, కేతవత్ శ్రీనివాస్, కుర్ర శోభ, శ్రీకాంత్ రెడ్డి, మాజీ వాడి సభ్యులు శేఖర్,, హేమ్లా నాయక్, ముజల్ ముచ్చర్ల ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వి కీమా నాయ, తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన కందుకూరు బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు



### - పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా కలుసుకున్న విద్యార్థులు

**మహేశ్వరం, మార్చ్ 22,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కందుకూరు బాయ్స్ హై స్కూల్ 2009-10 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు మరోసారి కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా గెట్ టు గెదర్ నిర్వహించారు. 2017లో దెబ్బడగూడ బురుజుకోట మైసమ్మ ఆలయం వద్ద మొదటి సమావేశం నిర్వహించగా, 10 ఏళ్ల తర్వాత మళ్లీ అదే స్నేహ బంధంతో ఈరోజు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఒక్కరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, తమ జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. స్కూల్ రోజుల సరదా సంఘటనలు, గురువుల జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ అందరూ భావోద్వేగానికి లోనయ్యారు. ఇలాంటి సమావేశాలు స్నేహాన్ని మరింత బలపరుసాయని, భవిష్యత్తులో కూడా తరచూ కలుసుకోవాలని నిర్ణయించారు. అదేవిధంగా పరస్పరం సహకారం అందించుకుంటూ, అవసర సమయంలో ఒకరికొకరు తోడుగా ఉండాలని సంకల్పించారు. ఈ గెట్ టుగెదర్‌లో పి. సురేష్, ఎం. శివ కుమార్, కె. రాజ శేఖర్, కె. రామకృష్ణ, పి. మహేష్ గౌడ్, ఎం. మహేష్, ఎం. వి నోద్, ఎ. సురేష్, కె. గణేష్, జి. శివ, బి. శ్రీను, డి. శి వ, ఎ. రమేష్, కె. సురేష్ , ఎన్. బాలకృష్ణ , ఎన్. గి ష్, ఎన్. శ్రీకాంత్, జి. నవీన్, కుమార్, వి. భాస్కర్, పి. శాంసన్, ఎం. శేఖర్ రెడ్డి, సుజన్, ఎ. రాజు, శైలం, డి. దుర్గప్రసాద్,. నరేందర్, జి. మల్లేష్, బి. నిరంజన్, కె. శ్రీకాం త్, డి. రామకృష్ణ, కె. అరవింద్, డి. గణేష్, బి. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు పొంచి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**నడిరోడ్డుపై వేలాడుతున్న వైర్లు**
**భయం గుప్పెట్లో అడల్పూర్ గ్రామం**
**విద్యుత్తుపై అధికారులకు ఎన్నిసార్లు**
**ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**
**గతంలో విద్యుత్ షాక్ తో ఇద్దరు వ్యక్తులు మృతి**
**తీరుమారని విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆగ్రహం**
**దీనిపై పూర్తిగా వార్త రూపంలో కావాలి**
**నడిరోడ్డుపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు**
**అడల్ పూర్ గ్రామంలో ప్రాణాలకు ముప్పు**





**యాలాల్ మార్చి 22 ప్రజా జ్యోతి** యాలాలమండల పరిధిలోని అడల్ పూర్ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నడిరోడ్డుపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు గ్రామస్తులకు తీవ్ర భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొనడంతో గ్రామస్థులు భయం గుప్పెట్లో జీవిస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానమైన విద్యుత్ తీగలు చాలా దిగువగా వేలాడుతూ ఉండటం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, వాహనదారులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో విద్యుత్ షాక్ కారణంగా ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మాత్రం తగ్గలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే మరిన్ని ప్రాణనష్టాలు సంభవించే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. తక్షణమే ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతులు చేసి, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెడికల్ క్యాంప్ చిలుకూరు గ్రామస్తులు వినియోగించుకోవాలి

**- వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు**
**రవాణా ఏర్పాట్లు పూర్తి**



**మొయినాబాద్ : మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామ ప్రజలకు 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్ ఒక ముఖ్య ప్రకటన చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. ఈ మెడికల్ క్యాంప్ ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు మరియు చికిత్స అందించబడతాయని తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామస్తుల సౌకర్యార్థం మొయినాబాద్ వెళ్లేందుకు ప్రత్యేక రవాణా ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది. వైస్ ఛైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, బాలాజీ దేవాలయం వద్ద, రాజీవ్ గృహకల్ప ప్రాంతం వద్ద, అప్పోజిగూడ సమీపంలో ఆటోలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య సేవలు పొందాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు,

# దశాబ్దాల కల నెరవేర్చిన బీటీ రోడ్డు -- ఆడల్‌పూర్ గ్రామంలో ఆనందం



**యాలాల్ మార్చు 22 ప్రజా జ్యోతి** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బీటీ రోడ్డు నిర్మాణం ఆడల్‌పూర్ గ్రామ ప్రజల కలను నెరవేర్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, మౌలిక వసతుల కల్పనలో ముందడుగు వేస్తున్న నేపథ్యంలో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయ్యింది. అదనంగా గ్రామంలో సీసీ రోడ్లు కూడా ఏర్పాటు చేయడం వల్ల గ్రామానికి కొత్త శోభ చేకూరిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పూర్వ పాలకులు పట్టించుకోలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వారు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో మా గ్రామానికి బీటీ రోడ్డు రావడం మా అదృష్టమని, ఏళ్ల నాటి కల నెరవేరిందని అన్నారు. గ్రామానికి రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ కార్మికుడు బైండ్ల రాములు మృతి

**ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య**



**యాలాల :(మార్చ్ 22) ప్రజా జ్యోతి** యాలాల మండలకేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న బైండ్ల రాములు మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య అంత్యక్రియలు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. గ్రామపంచాయతీలో పనిచేసి మృతి చెందడం గ్రామానికి సేవ చేసిన వ్యక్తిని మర్చిపోవాలంటే ఎంతో బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వార్డు సభ్యులు బాలు అశ్విని జిలాని లింగంపేట్ సురేష్ గడ్డం బసవరాజు గౌడ్ రమేష్ పాపయ్య గ్రామపంచాయతీ సిబ్బంది షబ్బీర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ అభ్యర్థిగా ఓడిపోయిన ఇచ్చిన మాట నిలబెడుతున్న చిడిగిద్ద అమృత అశోక్.

**- గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి.**



**మోమిన్ పేట మార్చి 22.(ప్రజా జోతి )** గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా నాకు ఓటు గెలిపిస్తే , మీ సమస్యలను తీరుస్తానని, గ్రామ ప్రజలకు, హామీ ఇచ్చారు. అనుకోకుండా సర్పంచ్ అభ్యర్థిగా ఓడిపోయారు, అయినా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్న ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి చిడిగిద్ద అమృత అశోక్. మోమినిపేట మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం గ్రామంలో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా అమృత అశోక్ మాట్లాడుతూ తనకు పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ప్రజా సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల మధ్యనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, నాయకులు కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పి. బందెయ్య, పాల్గొన్నారు.

# నవల్గా క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన మొదటి విజేత బ్లూవారియర్

**రెండో విజేత శివాజీవారియర్ బహుమతులు అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్,**



**బషీరాబాద్ మార్చి 22 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నవల్గా గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్లో రెండు జట్లు నువ్వా నేనా అన్నట్టు పోటిపడి గెలుపొందిన విన్నర్ జట్టుబ్లూ వారియర్ నవల్గా, రన్నర్ శివాజీ వారియర్ టీములకు బహుమతి ప్రధానోత్సవం చేసిన గ్రామ సర్పంచ్ సంగం వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఏ బాలకృష్ణ, గ్రామ పెద్దలు భూసా శంకర్ రెడ్డి ట్రోఫీలను నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ ఉగాది పండగ సందర్భంగా యువకులకు క్రీడలు ఎంతో అవసరమని నవల్గా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది యువతకు క్రీడలు ఎంతో అవసరం. మానసిక ఉల్లాసాన్ని తెచ్చేది క్రీడలు అన్నారు. ముందు ముందు కూడా ఇటువంటి క్రీడలు నిర్వహించి వారి నైపుణ్యాన్ని బయటికి తీసి క్రీడల్లో ఆసక్తి ఉన్నవారికి మా గ్రామంతరపు నుంచి వారికి మా సాహసాకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంటు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని క్రికెట్ మేనేజ్మెంట్ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్స్ యువకులు తదితరులు పాల్గొన్నారు.